RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 382 పేజీలు : 6 వెల: రూ : 2 బుధవారం , 12- జూన్ 2024

## 3 రోజులపాటు ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు



హైదరాబాద్, జూన్ 11: తెలంగాణ రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో రుతుపవనాలు వేగంగా విస్తరించాయి. ఈ రోజు ఉత్తర అరేబియా సముద్రం, మహారాష్ట్రలోని మరికొన్ని ప్రాంతాల్లో రుతుపవనాలు విస్తరించనున్నాయి. అలాగే రాష్ట్రంలోని నాసిక్, నిజామాబాద్, సుకుమా, విజయనగరం, ఇస్లాంపూర్ వరకు విస్తరించే అవకాశం ఉంది. నైరుతి రుతుపవనాల విస్తరణ నేపథ్యంలో తెలంగాణలో రానున్న మూడు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. మంగళ, బుధవారాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేసింది. మంగళవారం కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీగా వర్షాలు కురుస్తాయని సూచించింది. ఇక బుధవారం కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో ఓ మోస్తరుగా వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు సూచించింది. ఈ రెండు రోజులపాటు ఆయా ప్రాంతాల్లో ఎల్లో అలర్ట్ హెచ్చరికలను జారీ చేసింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురు గాలులతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా దిగువకు చేరాయి.

# ప్రధాన మంత్రి కార్యాలయం ప్రజల కేంద్రంగా ఉండాలి: మోడీ



ప్రధాన మంత్రి కార్యాలయం ప్రజల కేంద్రంగా ఉండాలని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఈ కార్యాలయం మోదీ కేంద్రీకృతమైనదిగా ఉండకూదని అన్నారు. దేశ ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన మోడీ.. ఆ తర్వాత జరిగిన ఓ కార్యక్రమంలో పీఎంవో సిబ్బందితో మాట్లాడారు. ఇప్పటి వరకు పీఎంవో కార్యాలయం అధికార కేంద్రంగా ఉండేదని, కానీ ప్రజలకు పీఎంవోగా ఉండాలని విశ్వసిస్తున్నట్లు మోడీ పేర్కొన్నారు. తమకు ఒకటే లక్ష్యం ఉందని, ఈ దేశమే ప్రప్రథమం అన్నారు.

# ప్రియాంక వారణాసిలో పోటీ చేస్తే మోదీ ఓడిపోయేవారు : రాహుల్ గాంధీ



వాస్తవ తెలంగాణ న్యూస్ : రాయ్‌బరేలి, అమేథిలో తమ విజయానికి అలుపెరగకుండా శ్రమించిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో పాటు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నానని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. రాయ్‌బరేలిలో మంగళవారం జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. అయోధ్యలో బీజేపీ ఓటమి పాలైందని, అయోధ్యే కాదు వారణాసిలో ప్రియాంక గాంధీ పోటీ చేసి ఉంటే ప్రధాని మోదీకి పరాజయం తప్పేదికాదని అన్నారు. ఈసారి అమేథి, రాయ్‌బరేలి, యూపీ సహా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఐక్యంగా ఎన్డీయేపై పోరాడిందని అన్నారు. ఎస్పీ నేతలు, శ్రేణులు కాంగ్రెస్‌తో కలిసి ఐక్యంగా ఎన్నికల్లో పోరాడటంతో మెరుగైన ఫలితాలు రాబట్టగలిగామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాయ్‌బరేలి ప్రజలు రాహుల్ గాంధీ తమ ఎంపీగా కొనసాగాలని కోరుకుంటున్నారని, వ్యక్తిగతంగా తాను కూడా రాహుల్ రాయ్‌బరేలి నుంచే పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించాలని కోరుకుంటానని అంతకుముందు అమేథి కాంగ్రెస్ ఎంపీ కిషోరీ లాల్ శర్మ పేర్కొన్నారు. కాగా లోక్‌సభ ఎన్నికల్లో రాయ్‌బరేలి, కేరళలోని వయనాడ్ స్థానాల నుంచి రాహుల్ గాంధీ పోటీచేయగా, రెండు స్థానాల్లోనూ ఆయన విజయం సాధించారు.

## ఓఆర్‌ఆర్ వరకు డీఆర్‌ఎఫ్ పరిధి విస్తరణ : సీఎస్ శాంతికుమారి



హైదరాబాద్ : జీహెచ్‌ఎంసీ డిజాస్టర్ రెస్పాన్స్ బృందాల సేవలను ఓఆర్‌ఆర్ పరిధి వరకు విస్తరించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. హైదరాబాద్ నగరం తోపాటు ఔటర్ రింగ్ రోడ్ పరిధి వరకు ఆకస్మిక వర్షాలు, వరదలు వచ్చినా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు రాకుండా తగు వ్యవస్థను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని వెల్లడించారు. సచివాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేశారు. డిజాస్టర్ రెస్పాన్స్ విభాగాన్ని మరింత పటిష్ఠ పరిచేందుకు అదనపు సిబ్బందిని, యంత్ర పరికరాలను అందచేయనున్నామని వివరించారు. ఇప్పటికే, జీహెచ్‌ఎంసీ పరిధిలో 30 డీఆర్‌ఎఫ్ బృందాలు పనిచేస్తున్నాయని, వీటికి తోడు మరో 15 బృందాలను అదనంగా ఏర్పాటు చేసి వీటి సేవలను ఓఆర్‌ఆర్ వరకు విస్తరించనున్నట్టు వెల్లడించారు.

## 12న టీఎస్ టెట్ ఫలితాలు విడుదల..




హైదరాబాద్ : టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఈ నెల 12న టెట్ ఫలితాలను విడుదల చేయనున్నట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ప్రకటించారు. మే 20 నుంచి జూన్ 2 వరకు టెట్ పరీక్షలను ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షలకు 2,36,487 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ నెల 3న టెట్ ప్రాథమిక కీని విడుదల చేశారు.

# చైతన్య నగర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

## – ఎమ్మెల్యే సొంత నిధులతో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి





ఉప్పల్, జూన్ 11 ( వాస్తవ తెలంగాణ ): మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ చైతన్య నగర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించారు. తన సొంత నిధులతో మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించి చాలా రోజులుగా మౌలిక వసతులు లేకుండా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రత్యేక చొరవ తీసుకొని పాఠశాలను సందర్శించడం జరిగిందని విద్యార్థులకు కావలసిన మౌలిక వస్తువుల దృష్ట్యా మరుగుదొడ్లు, త్రాగునీరు ఏర్పాటు చేస్తూ అలాగే ఇతర అవసరాల కోసం కూడా కృషి చేస్తానని విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల రెడ్డి, సాయికుమార్, నవీన్



గౌడ్, పూస రమేష్, శేఖర్ గౌడ్, నరసింహ, నిసార్ అహ్మద్ గోరి మరియు స్థానిక నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టాల్లో తోడుంటానని మాట ఇచ్చాను: పరమేశ్వర్ రెడ్డి



ప్రజల సమస్యల కోసం నిరంతరం శ్రమిస్తా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్, జూన్ 11( వాస్తవ తెలంగాణ ): ఎన్నికల సమయంలో ప్రజలతో తోడుంటానని ప్రజలకు ఇచ్చిన మాట కోసం ప్రజా సమస్యల కోసం నిరంతరం పాటు పడతానని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.



మంగళవారం ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ, నాచారం, రామంతపూర్, మల్లాపూర్, కుషాయిగూడ, చిలుక నగర్ తదితర ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను తెలుపుకునేందుకు ఆయన నివాసానికి వచ్చారు. ప్రజలు తమ సమస్యలను పరమేశ్వర్ రెడ్డికి తెలిపి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. తాను నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ఆయన వివరించారు. అవసరమైన పనుల నిమిత్తం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలి : కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**–ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీ సమావేశం**

ఉప్పల్, జూన్ 11( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీ సమావేశం మంగళవారం ఉప్పల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌందర్య లత అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీ కన్వీనర్, కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వచ్చిన రూ.30 వేల రూపాయల నిధులు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మౌలిక సదుపాయాలకు వాడాలని సూచించారు, అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌందర్య లత, వారి సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫ్యాన్లు, కుర్చీలు, బాత్రూం డోర్స్ సరిగ్గా లేవని కార్పొరేటర్ దృష్టికి తేవడం జరిగింది, సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ వెంటనే కుర్చీలు ఫ్యాన్లు, బాత్రూం డోర్స్ కొనాల్సిందిగా సూచించారు, అదేవిధంగా ఏదైనా అత్యవసర పనులకు నిధులు అవసరమైతే తనను సంప్రదించాల్సిందిగా కోరారు. సమావేశంలో డాక్టర్ సౌందర్య లత, పి హెచ్ ఎన్ కరుణా దేవి, సూపర్వైజర్ భోగా ప్రకాష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుడు మోహన్ బాబు ను పరామర్శించి ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి





రామంతపూర్, జూన్ 11( వాస్తవ తెలంగాణ ): రామాంతపూర్ డివిజన్,అర్.టి.సీ కాలనీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోహన్ బాబు (కన్ని ) ఈ మద్య కాలం లో అనారోగ్యంతో హాస్పిటల్ లో అడ్మిట్ అయినా ఆయన చికిత్స పొందుతున్నారు ఎమ్మేల్యే కి విషయం తెలిసినవెంటనే హాస్పిటల్ కి వెళ్ళి అతనిని పరామర్శించారు, ఆరోగ్యపరిస్థి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ కు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరావు, పసుల ప్రభాకర్ రెడ్డి , బోసాని పవన్, సురేష్ అన్న ,మల్లికార్జున్, వెంకట రమణ తదితరులు పాల్గోన్నారు.

# విద్యా శాఖ గుర్తింపులేని మాస్టర్ మైండ్స్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి






**–గుర్తింపు లేని పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న జిల్లా విద్యాశాకాధికారులను సస్పెండ్ చేయాలి**

**–ఏ ఐ వై ఎఫ్ పోరాటంతో పాఠశాలను సీజ్ చేసిన విద్యాశాకాధికారులు**

**–ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి డిమాండ్**




ఉప్పల్, జూన్ 11( వాస్తవ తెలంగాణ ): విద్యా శాఖ గుర్తింపులేని మాస్టర్ మైండ్స్ పాఠశాలను సీజ్ చేయాలని, గుర్తింపు లేని పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న జిల్లా విద్యాశాకాధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వైఎఫ్) మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఉప్పల్ హనుమసాయి నగర్ లోని అనధికార మాస్టర్ మైండ్స్ పాఠశాల వద్ద ధర్నా నిర్వహించారు.అనంతరం ఉప్పల్ మండల విద్యాశాకాధికారి ఆదేశాల మేరకు సీఆర్ పీ స్వప్న పాఠశాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ లు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ ఆగడాలు అధికమయ్యాయని, ఈ పాఠశాలలను కట్టడి చేయడంలో విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలం చెందారని వారు ధ్వజమెత్తారు. జీ ఓ.నెం.1 కు వ్యతిరేకంగా నూతన పాఠశాల ఏర్పాటుకు ఆటస్థలం, మెరుగైన తరగతి గదులు,ఫైర్ సేఫ్టీ ఇతర మౌలిక సదుపాయాలతో పాటు విద్యాశాఖ నుండి పూర్తి స్థాయి అనుమతులు, గుర్తింపు పొందాలి. కానీ, ఇవేవీ పొందకుండా విచ్చలవిడిగా అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్య శాఖ నిబంధనలకు పాతర వేస్తూ ధనార్జనే ధ్యేయంగా మాస్టర్ మైండ్స్ యాజమాన్యం వ్యవహరిస్తున్నారన్నారు. అదే విధంగా పక్కపక్కనే పాఠశాలలకు ఏవిధంగా అనుమతులు ఇస్తారో అధికారులు స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా విద్యాశాకాధికారులు మామూళ్లకు అలవాటు పడ్డారని, కార్పొరేట్ పాఠాశాలలకు రెడ్ కార్పెట్ వేస్తున్నారని ధ్వజమెత్తారు. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా గుర్తింపు లేని విద్యాసంస్థల పై ఏ ఐ వై ఎఫ్ నిరంతర పోరు నిర్వహిస్తుందని వారు అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠాశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని రూపొందించి, అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, జిల్లా ఆఫీస్ బేరర్స్ శేఖర్, కిరణ్, కళ్యాణ్, మాజీద్, మహేష్, అజీమ్ పాషా, శ్రీకాంత్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# తలసాని శంకర్ యాదవ్ కు నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారిలక్ష్మారెడ్డి, నీలం రెడ్డి





ఉప్పల్, జూన్ 11 ( వాస్తవ తెలంగాణ ): మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరులు, మోండా మార్కెట్ వ్యాపారుల సంఘం అధ్యక్షులు తలసాని శంకర్ యాదవ్ పార్థివ దేహాన్ని సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు, నీలం రెడ్డి లు నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించడం జరిగింది.

# న్యూ శాంతినగర్ కాలనీ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కి కాలనీవాసుల, నేతలు వినతి





ఉప్పల్, జూన్ 11 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ డివిజన్ న్యూ శాంతి నగర్ కాలని ఏ వి డి ఖారా ఫ్యాక్టరీ దగ్గర పొంగుతున్న డ్రైనేజీ నాలా సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని కోరుతూ మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి బిఆర్ఎస్ నాయకులు, కాలనీ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు . న్యూ శాంతినగర్ ప్రజలు డ్రైనేజీ వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అన్నిత్యం కాలనీవాసులు డ్రైనేజీ వల్ల నరకయాతన పడుతున్నారని తెలియజేశా–ారు. ఎమ్మెల్యే ఈ విషయమై సానుకూలంగా స్పందించారు. శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమ%శీ% లో బి ఆర్ ఎస్ నాయకులు చింతల నర్సింహా రెడ్డి , పంగా మహేందర్ రెడ్డి , ఆడేపు గౌతమ్, బత్తుల బాల్ రాజ్, శ్రీనివాస్, కాలనీ కమిటీ సభ్యులు బచ్చ నర్సింహా , బాధే ఆంజనేయులు, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్ర చేస్తున్న కాంగ్రెస్ అభిమానిని కలిసిన జగ్గారెడ్డి



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని కోరుతూ మణిపూర్ నుంచి బాంబే వరకు పాదయాత్ర చేస్తున్న రైతు సదాశివ లేకర్ ను సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మంగళవారం పలకరించారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యే వరకు తాను కాంగ్రెస్ జెండాను ఒంటిపై ఉంచుకుంటానని సదాశివలేఖర్ జగ్గారెడ్డికి తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉంటాయని ఆయన వివరంగా చెప్పారు. కాంగ్రెస్ పాలన ఆంటీ రాజీవ్ గాంధీ పాలన అలాగా ఉంటదని రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి అయ్యేవరకు నేను ఇలా బట్టలతోనే తిరుగుతానని ఆయన జగ్గారెడ్డికి తెలిపారు

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో ప్రవేశానికి ఎంపికలు



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు ఐదవ తరగతిలో ప్రవేశానికి సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఎంపికలు నిర్వహించారు. విద్యార్థుల చేత లాటరీ తీయించారు సోషల్ వెల్ఫేర్ డిడి అఖిలేష్ రెడ్డి మాట్లాడుతూ.. బెస్ట్ అవైలబుల్ కింద ఎంపికైన విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలు నందు చదివిస్తామని తెలిపారు. మండలాలలో అత్యధిక మార్పులు వచ్చినటువంటి విద్యార్థులకు ఈ యొక్క అవకాశం లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తున్నామని ఆయన తెలిపారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు అంటే ప్రైవేటు పాఠశాలల్లో వారికి చదివే ఫీజును మొత్తం సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ భరిస్తుందని ఆయన తెలిపారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా:సదాశివపేట మండలంలోని కోనాపూర్ మరియ పి ఎస్ ఎమ్ ఎల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని తెలియజేశారు. పాఠశాలలు ప్రారంభమయ్యే రోజు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు అందజేయాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల కు సంబంధించిన మైనర్ రిపేర్ వర్క్ ను త్వరగా కంప్లీట్ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీ వెంకటేశ్వర్లు. సదాశివపేట మండల తాసిల్దార్మండల విద్యాధికారి. పాఠశాల సిబ్బంది. కోనాపూర్ ప్రజలు పాల్గొన్నారు

# మెదక్ జిల్లా ఎంపీ ని కలిసిన సంగారెడ్డి నాయకులు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గారిని ఢిల్లీలో సంగారెడ్డి జిల్లా బిజెపి నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మెదక్ ఎంపీగా విజయం సాధించినందుకు పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. తన విజయానికి సహకారం అందించిన పార్టీ నాయకులకు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. విజయానికి సహకరించి అనేక వడదడుకులు కష్టపడి గెలిపించిన వారిని ఏనాటికి మర్చిపోలేనని పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీకాంత్ గౌడ్, నాయకులు కొండాపురం జగన్, అరవింద్ పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఘన సన్మానంఢిల్లీలోని మంత్రి నివాసంలో కిషన్ రెడ్డిని సన్మానించిన నెమలికొండ వేణుమాధవ్



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో కేంద్ర భూగర్భ, బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని సోమవారం రాత్రి న్యూఢిల్లీలోని ఆయన నివాసంలో బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు నెమలికొండ వేణుమాధవ్ పుష్పగుచ్చం, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నెమలికొండ వేణుమాధవ్ మాట్లాడుతూ సామాన్య కార్యకర్త నుంచి రెండోసారి కేంద్ర క్యాబినెట్ మంత్రిగా కిషన్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించడం గొప్ప విషయం అన్నారు. బిజెపి అధిష్టానం కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డికి క్యాబినెట్ హెూదా కల్పించడం సామాన్య కార్యకర్తకు ఇచ్చిన గౌరవం అన్నారు. సామాన్య కార్యకర్తకు సైతం ఉన్నత పదవులు కట్టబెట్టడం బిజెపిలోనే సాధ్యపడుతుందన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు పార్లమెంటు సభ్యునిగా ఎన్నికైన కిషన్ రెడ్డిది మచ్చలేని నాయకత్వమని వేణుమాధవ్ కొనియాడారు. కిషన్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం తధ్యమని వేణుమాధవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు ఉంటుందని మంత్రి చెప్పారు. భవిష్యత్తులో తెలంగాణలో బలమైన శక్తిగా బిజెపి ఆవిర్భవిస్తుందని మంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# నేటి నుంచి స్కూలు పున ప్రారంభం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : తెలంగాణలో వేసవి సెలవులు అనంతరం నేటి నుంచి రాష్ట్రంలో స్కూలు ప్రారంభం కానున్నాయి. ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉదయం తొమ్మిది గంటలకి ప్రారంభం కానున్నాయి పాఠశాలలు సాయంత్రం 4. గంటల వరకు ప్రాథమికోన్నత పాఠశాలలు సాయంత్రం 4.5 గంటల వరకు నిర్వహిస్తారు హైస్కూల్ మాత్రం 9:30 నుండి ప్రారంభమవుతాయి.

# మంత్రిని కలిసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ తో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సోమవారం హైదరాబాద్ లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించిన మున్సిపల్ భవనం ప్రారంభోత్సవం, గద్దర్ ఆడిటోరియం భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాలకు హాజరుకావాలని కోరుతూ తెల్లాపూర్ మున్సిపల్ పాలకవర్గంతో కలిసి ఆయన మంత్రి ని ఆహ్వానించారు. హాజరైన తెల్లాపూర్ మున్సిపల్ పాలకవర్గం ప్రతినిధులు.

# అంగన్ వాడి బడిబాట బంగారు బాట కార్యక్రమం పోలంపల్లిలో



చేగుంట,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్ :చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో.మంగళవరం నాడు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామ. అంగన్ వాడి.టీచర్. మమత మాట్లాడుతూ పోలంపల్లిలో. ప్రతి ఇల్లులు తిరుగుతూ ప్రైవేట్ చదువులకన్నా ప్రభుత్వ చదువులు మిన్న చక్కటి. విద్య ను కల్పిసత్తున్నాం. ప్రైవేట్ విద్య వద్దు.ప్రభుత్వం విద్య .ముద్దు అనే విధాలాలతో ప్రచారం నిర్వహించారు.. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వమే పిల్లలకు.స్కూల్ డ్రెస్ మరియు టెస్ట్ బుక్స్ మధ్యాహ్నం భోజనం అందించడంతోపాటు మంచి విద్యను కూడా అందించడం జరుగుతుంది మరియు. అంగన్వాడి కేంద్రానికి రెండున్నర సంవత్సరం పిల్లలను పంపించాలి. అంగన్వాడి కేంద్రంలో పౌష్టిక ఆహారంతో పాటు ఆటపాటలు నిర్వహించడం జరుగుతుంది. కాబట్టి తప్పకుండా. 2.5. రెండున్నర సంవత్సరాలు పై ఉన్న పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్. కొండి.మమత. గ్రామ కార్యదర్శి సురేష్ .ప్రధాన ఉపాధ్యాయుడు సిద్ధ రాములు. భాగ్య .సుమలత. మరియు ఆశ వర్కర్. లక్ష్మి. సి ఏ రాజేశ్వరి .గరిగ వెంకట్ సత్తయ్య మహిళా సంఘం అధ్యక్షులు శివలక్ష్మి రాధిక. మహిళా సంఘాలు.

# మెదక్ జిల్లా ఎంపీ ని కలిసిన సంగారెడ్డి నాయకులు



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గారిని ఢిల్లీలో సంగారెడ్డి జిల్లా బిజెపి నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మెదక్ ఎంపీగా విజయం సాధించినందుకు పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. తన విజయానికి సహకారం అందించిన పార్టీ నాయకులకు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. విజయానికి సహకరించి అనేక వడదడుకులు కష్టపడి గెలిపించిన వారిని ఏనాటికి మర్చిపోలేనని పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీకాంత్ గౌడ్, నాయకులు కొండాపురం జగన్, అరవింద్ పాల్గొన్నారు.

# మనిషిలో మానవత్వం సాయపడే గుణం ఉండాలి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నాగలి గిద్ద మండలంలోని బిక్కయనాయక్ తాండ చెందిన పవర్ విట్టల్ ఇటీవలే అనారోగ్యంతో చనిపోయారు. విట్టల్ కుటుంబానికి ఇద్దరు కొడుకులు ఉన్నారు వారికి ఎన్ టి డి ఏ టి ఏ సాఫ్ట్వేర్ సంస్థ డైరెక్టర్ తిప్పరాజు ప్రసాద్, చంద్రశేఖర్ ఆచార్య సహకారంతో మంగళవారం నిత్యవసర సంకులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మనసుంటే మార్గాలు ఉంటాయని ఇద్దరు పిల్లలు ఉన్న వ్యక్తి చనిపోవడం వల్ల వాళ్లు రోడ్డున పడకుండా మానవత్వంతో నాకు తోచిన సాయాన్ని నేను చేస్తున్నానని ఆయన తెలిపారు. తిప్పరాజు ప్రసాద్ నేను కూడా చిన్న వయసులో పేదవాడినే కాబట్టి నాకు ఇలాంటి సమస్యలు తెలుసు కనుక పేదవారికి సాయం చేయడంలో మనది పోయేదేమీ లేదని తెలిపారు. పేద రైతు కుటుంబం అయినా అనాథలైన పిల్లలు తిప్పరాజుకు పాదాభివందనం చేస్తూ సాయం చేసినందుకు ఆ తండాకు చెందిన విలేజ్ వాసులు కూడా వారికి అభినందనలు తెలిపారు. ఇలాంటి సాయం ఇంకా ఎవరైనా ఈ పిల్లలకు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కట్రియల్ రజక సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ సంబరాలు



బోనమెత్తిన ఆడపడుచులు.



వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా రామయంపేట మండలం కాట్రియల్ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మడలేశ్వర స్వామీ దేవాలయంలో తేదీ 10. సోమవారం రోజున గణపతి పూజ, స్వస్తి పుణ్యవచన%శీ%, కంకణ ధారణ, మంటపారాధన, అగ్నిప్రతిష్ట, హెూమం, జలదీవాసం, తేదీ 11. మంగళవారం రోజున హెూమ కార్యాలు, శమ్యదివాసం, పుష్పదివాసం, అనంతరం సాయంత్రం గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోచమ్మకి నిష్ట నియమాలతో పోచమ్మకి బోనాలు ఎత్తుకొని అమ్మవారికి నైవేద్యంతో కూడిన బోనాలు సమర్పించారు , 12 వ తేదీన పూర్ణాహుతి , మడలేశ్వర స్వామీ కళ్యాణ మహెూత్సవం , అనంతరం దేవాలయం వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని సంగం పెద్దలు తెలిపారు.

# పత్రికా ప్రకటన తేదీ: ఖమ్మం

**ఆర్టీసీ బస్ సర్వీసులు సంఖ్య పెంచాలి.**
**ఖమ్మం నగరంలో సిటీ బస్సులు నడపాలి.**

డిమాండ్.జిల్లా నలుమూలలకు వెళ్లే ప్రయాణికులకు బస్ సర్వీసుల సరిపడా బస్ సర్వీస్ లు లేక ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు.ప్రజల రవాణా సౌకర్యం దృష్టిలో పెట్టుకొని టి.జి ఆర్ టి సి, బస్ సంఖ్య పెంచి సర్వీసు లను నడప కమిటీల ఆధ్వర్యంలో ఖమ్మం డిపో మేనేజర్ శ్రీనివాస్ రావు గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు మంచి పథకమె అయినప్పటికీ ప్రజలకు సరిపడా సర్వీస్ లు పెంచకుండా ప్రయాణికులను ఇబ్బందులగురి చేసి మహా లక్ష్మి పథకం మహిళకు దూరం చేసే విదంగా మారింది అని వారు అన్నారు ఈ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు అధిక సంఖ్య లో గడప దాటి ఇప్పుడిప్పుడే స్వయకృతంగా తమ పనులు రీత్యా బయటకు వస్తున్నారు, మరో రెండు రోజుల్లో స్కూల్, కాలేజ్ లు ప్రారంభం కానున్నాయి దీంతో స్కూళ్లకు కాలేజీలు, కార్యాలయాలు, ఆసుపత్రులు ఖమ్మం నగరంలో షాపింగ్ మాల్స్ లో పనిచేస్తున్న వర్కర్స్ బసు ల కోసం గంటల సమయం వేచి చుసిన బస్లు కిక్కిరిసి పోవడం తో తమ గమ్యాలు టైం కి హాజరు కాలేక పోతున్నారు, బస్ ప్రయాణం లో కిక్కిరిసి ప్రయాణికులు ఉండటం కారణంగా సడెన్ బ్రేక్స్ వేసినప్పుడు ఒకరి మీద ఒకళ్ళు పడి ఇంటర్నల్ దెబ్బలు తగిలి ప్రమాదల బారిన పడుతున్నారు, ఈ మధ్య కాలం లో కొణిజర్ల



సెంటర్లో డి మార్ట్ లో పని చేసే లేడి వర్కర్ పుట్ పాత్ ప్రయాణం వలన ప్రాణాలు పోయిన సందర్భలు ఉన్నాయి అని వారు ఆవేదన వ్యక్తం చేశారు బస్సులు సమయానికి రాక బస్సు వచ్చినా కనీసం నిల్చొనే స్థలమైనా ఉండక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని వారన్నారు.. ప్రయాణికులు సంఖ్య కి అనుగుణంగా బస్ ల సంఖ్య పెంచాలని ప్రతి ఊరుకి పల్లెవెలుగు బస్ సర్వీస్ లు నడపాలని లేని పక్షం లో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు.ఈ వినతిపత్రం కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిరోమణి, ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు ప్రేమ్ సింగ్,రాకేష్, రాష్ట్ర నాయకులు ఝాన్సీ,శోభ, డివిజన్ అధ్యక్షులు సురేష్, నగర కార్యదర్శి రవీందర్, జిల్లా నాయకులు పూలమ్మ లలిత తదితరులు పాల్గొన్నారు.

# ఆహార కల్తీ చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తాం



**నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలి .**
**హైదరాబాద్ బిర్యాని కి అంతర్జాతీయంగా గుర్తింపు ఉంది .**
**హైదరాబాద్ ను మెడికల్ టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతున్నాం**

ఫుడ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా గా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను పెంచుతున్నాం . హోటల్ ల యజమానులు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. ప్రతి 6నెలలకు ఒకసారి వర్క్ షాప్ ల నిర్వహణ తో పాటు అవగాహన సదస్సులను నిర్వహిస్థాం .హోటల్స్ య-ంజమానులు చేసిన పలు విజ్ఞప్తులపై సానుకూల స్పందన .హోటల్స్ అసోసియేషన్ల తో జరిగిన సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి.

సంగారెడ్డి జిల్లా వాస్తవ తెలంగాణ ప్రతినిది : వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం – కమిషనర్ ఫుడ్ సేఫ్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ స్టేట్ హోటల్స్ అసోసియేషన్, నేషనల్ రెస్టారెంట్స్ అసోసియేషన్, ఆయిల్ మర్చంట్ అసోసియేషన్, బార్ అండ్ రెస్టారెంట్స్, ఇండియన్ డైలీ మిల్క్ ప్రొడక్ట్స్ అసోసియేషన్, తెలంగాణ ప్యాకేజెడ్ డ్రింకింగ్ వాటర్ అసోసియేషన్, తెలంగాణ రోలర్ ఫ్లోర్ మిలర్స్ , బేకరీ అండ్ ఐస్ క్రీమ్స్ అసోసియేషన్ లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూఆహార కల్తీ చేసే వారిపై, నాణ్యత పాటించని వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని వివిధ అసోసియేషన్ ప్రతినిధులకు తెలియజేశారు. నిజాం కాలం నుండి హైదరాబాద్ బిర్యాని కి అంతర్జాతీయంగా గుర్తింపు ఉందన్నారు.హైదరాబాద్ ను మెడికల్ టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఫుడ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా గా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను పెంచుతున్నామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. హోటల్ ల యజమానులు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. ప్రతి 6నెలలకు ఒకసారి వర్క్ షాప్ ల నిర్వహణ తో పాటు అవగాహన సదస్సులను నిర్వహిస్తామన్నారు. హోటల్స్ య-ంజమానులు చేసిన పలు విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించారు మంత్రి దామోదర్ రాజనర్సింహ.

# అధిక ఆదాయమే లక్ష్యంగా ప్రతి ఉద్యోగి కృషి చేయాలి

ఆర్టీసీ సికింద్రాబాద్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఎం సురేష్ చౌహాన్.

( మేడిపల్లి/ బోడుప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్): ప్రతి ఉద్యోగి మరింత కష్టపడి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని ఆర్టీసీ సికింద్రాబాద్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) ఎం సురేష్ చౌహాన్ తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో పనిచేస్తు అత్యధిక ఆదాయాన్ని తీసుకువచ్చిన ఆదర్శ ఉద్యోగులకు అభినందన కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ప్రారంభమైనప్పటి నుండి సంస్థకు నగదు తగ్గినందున ప్రతి డిపోలో లక్షే లక్ష్యంగా కృషి చేస్తూ అధిక ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నట్లు చెప్పారు. సంస్థ ఆర్థికంగా అభివృద్ధి చెందడం వల్ల ఉద్యోగులకు అన్ని రకాల ఆర్థిక వనరులు సమకూరుతాయన్నారు. ప్రయాణికులకు విశిష్ట సేవలు అందించటం తో పాటు మర్యాదగా మెదులుకోవాలని, అమర్యాదగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఇంధనాన్ని పొదుపు చేసిన డ్రైవర్, మెకానికులతో పాటు ఎక్కువ ఆదాయాన్ని తీసుకువచ్చిన కండక్టర్లకు నగదు పురస్కారాలతో పాటు ప్రగతి చక్ర అవార్డులను అందజేశారు. ప్రతి ఉద్యోగి పోటీ తత్వంతో పాటు ఆదాయాన్ని పెంపొందించాలని కోరారు. డిపో మేనేజర్ కే కవిత ఆధ్వర్యంలో



జరిగిన కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఆనందరావు, అసిస్టెంట్ (మేనేజర్) మెకానికల్ సాయి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ సూపరిండెంట్(పర్సనల్) పి కే సత్యన్, కుబేరుడు, డిపో సూపర్ వైజర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో భారత్ సిమెంట్ టెక్నికల్ సబ్మిట్



పీర్జాదిగూడ – వాస్తవ తెలంగాణ న్యూస్ :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సవేరా ఏజెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన " భారతి సిమెంట్ టెక్నికల్ సమ్మిట్ " కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు కొడే పోచయ్య, దొంతిరి హరిశంకర్ రెడ్డి కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ. సవేరా ఏజెన్సీ ఎప్పుడు బిల్డర్లకు ప్రత్యేకంగా సరసమైన ధరలకు సిమెంట్ అందిస్తుందన్నారు. ఈ ప్రాంత బిల్డర్స్ సవేరా ఏజెన్సీ అభివృద్ధికి సహకరించి దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద డీలర్ గా ప్రత్యేక గుర్తింపు లభించిందని, ఎలాంటి టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఉత్పన్నమైనా కంపెనీ టీం త్వరగా చర్యలు తీసుకుంటారని అన్నారు. ఇలాంటి పరస్పర సహాయ సహకారాలు ఉంటే సంస్థతో పాటు వినియోగదారులకు లబ్ధి చేకూరుతుందన్నారు.సవేరా ఏజెన్సీ మానేజింగ్ డైరెక్టర్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ.వినియోగదారులకు మెరుగైన, సరసమైన సేవలు అందించడానికి నిరంతరం ప్రయత్నం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి బిల్డర్స్ కు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో భారతి సిమెంట్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, సహాయ వైస్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి,ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ రమేష్, వై సంజీవరెడ్డి ,ప్రధాన కార్యదర్శి ఆకుల

# రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో మహతి ఆశ్రమ విద్యార్థులకు



అన్నదానం కార్యక్రమం ఆర్మూర్ జూన్ , వాస్తవ తెలంగాణ న్యూస్ రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో బాల్కొండ లోని మహతీ ఆశ్రమం లోని నిరాశ్రయ విద్యార్థులకు అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పట్వారీ గోపికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు ఎల్లప్పుడు అండగా నిలుస్తామని, మా వంతు సహకారం అందించడానికి సిద్ధంగా ఉంటామని,శ్రద్ధగా చదివి ఉన్నత స్థానంలో నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి పట్వారీ తులసి, కోశాధికారి లక్ష్మీనారాయణ,ప్రాజెక్ట్ చైర్మన్ శ్రీనివాస్ పవార్, మాజీ అధ్యక్షులు పుష్పకర్ రావు, ప్రవీణ్ పవార్, ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ లో ఉచిత ఆయుర్వేద వైద్య ఆరోగ్య శిబిరం




ఆర్మూర్ జూన్ , వాస్తవ తెలంగాణ న్యూస్ ఆర్మూర్ జీవన్ సేవ వెల్ నెస్ గ్రూప్ ఆధ్వర్యంలో ఎంజే రోడ్ కెనరా బ్యాంక్ పక్కన వసంత జ్యోతి హాస్పిటల్ దగ్గర ప్రతి బుధవారం ఆర్మూర్ లో ఉచిత ఆయుర్వేద ఆరోగ్య శిబిరం నిర్వహించబడును.ఈ శిబిరంలో అన్ని రకాల అనారోగ్య సమస్యలకు ఉచితంగా చికిత్స చేయబడును.ఈ జీవన్ సేవ వెల్ నెస్ గ్రూప్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు, సుజోక్ థెరపీ,మసాజ్ థెరపీ ఆక్యు పెక్చర్ థెరపీ, నేచురోపతి చికిత్స, ఉ చితంగా వైద్య సలహాలు ఇవ్వబడును. ఈ జీవన సేవా వెల్ నెస్ గ్రూప్ కంపెనీ గత సంవత్సరాలుగా చికిత్స దేశవ్యాప్తంగా అన్ని రోగాలకు ఆయుర్వేద పద్ధతి ద్వారా మందులు తయారు చేసి రోగాలను పూర్తిగా నయం చేస్తుంది.మందులు మాత్రం కొనుగోలు చేయవలెను.మా కంపెనీ ప్రాడక్టులు అన్ని సంస్థల ద్వారా అనుమతి పొందడం జరిగిందని ఈ కంపెనీ డైరెక్టర్ నాగనాథ్, సదానంద గౌడ్ ,యోగ మాస్టర్ రాజేంధర్ లతో పాటు, ముంబై నుండి ఆయుర్వేదంలో ప్రఖ్యాతి పొందిన డాక్టర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని సంస్థ డైరెక్టర్ నాగనాథ్ ఒక ప్రకటన తెలియజేశారు.

# భావి భారతనికి నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానిగా,భారీ

**మెజారిటీతో ఈటెల ఎంపీగా గెలిపొందినందుకు**
**శుభాకాంక్షలు తెలియాచేసినా.**
**రవీందర్ నెల్లుట్ల బీజేపి ఉపాధ్యక్షులు నాగారం.**

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ బిజేపి ఉపాధ్యక్షులు నెల్లుట్ల రవీందర్ ముచ్చటగా మూడోసారి బీజేపీ అధికారం లోకి వచ్చినా సంధర్భంగా,మరియు మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపి గా ఈటెల రాజేందర్ గెలుపొందినందుకు గానూ హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.భారతదేశం లోని ప్రజలు నరేంద్ర మోడీ సారథ్యంలో అభివృద్ధి కే పట్టం కట్టి బీజేపి కీ ఎంపి సీట్లు యిచ్చి భారతదేశం లోనే అతి పెద్ద పార్టీ బీజేపి గా దేశ ప్రజలు తీర్పు ఇచ్చారు.అలాగే రికార్డ్ స్థాయి లో మెజారిటీ తొ మల్కాజిగిరి పార్లమెంట్ లో బిజేపి ఈటెల రాజేందర్ గెలిచినందుకు నాగారం మున్సిపాలిటీ ఉ పాధ్యక్షులు నెల్లుట్ల రవీందర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ గెలుపుకు , ఇంతా మెజారిటీ కీ కారణమైన నాయకులకు ,కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# నల్ల పోచమ్మ అమ్మవారికి నక్షత్ర ప్రత్యేక హారతి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి.సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని మనూరు మండల పరిధిలో బోరంచ గ్రామ శివారులో మంజీర నది ఒడ్డున ప్రసిద్ధి చెందిన శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారికి ఆలయ అర్చకులు నాగేశ్ స్వామి మంగళవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పంచామృతాలు, గంగా జలాలతో అభిషేకం కుంకుమార్చన పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి నుదుట కుంకుమార్చన తిలకం దిద్ది పట్టు వస్త్రాలు సమర్పించి, పలు సుఖంగా ద్రవ్యాలతో రకరకాల అలంకరణ చేసి అమ్మవారికి నుదుట హారతి ఇచ్చారు. ప్రతి గురువారం మహా జాతరగా సాగి ఈ బోరంచ గ్రామంలో వేల సంఖ్యలో పాల్గొనే భక్తుల కోసం ప్రతినిత్యం హారతి ఇవ్వడం ఆనవాయితీగా వస్తుందని మాయ స్వామి తెలిపారు. మన ఊరు మండల పరిధిలో బోరించ గ్రామంలో నల్ల పోచమ్మ స్వామికి రెండు నెలలుగా సాగి ఈ యొక్క జాతరకు వివిధ రాష్ట్రాల నుంచి ప్రజలు ఆదరణ పొంది వస్తుంటారు. అందుకని ప్రతినిత్యం గంగాజలంతో అభిషేకం కుంకుమార్చన పూజలు అమ్మవారికి హారతులు ఇస్తుంటారని నాగేశ్వరరావు తెలిపారు

# డిన్నర్ కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ పూలే సేవ సమితి జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ





సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 11 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్:

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నాగల్గిద్ది మండలం పరిధిలో ఏస్గి గ్రామంలో సోమవారం గ్రామానికి చెందిన అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం సోదరుడు డిన్నర్ కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పండరి, రాష్ట్ర కార్యనిర్వహణ మరియు జిల్లా అద్యక్షులు బైండ్ల కృష్ణ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ డివిజన్ అధ్యక్షులు నర్సింలు, ఖేడ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్,సిపిఐ నాయకులు చిరంజీవి, నర్సింహులు, ధనరాజ్,మానూర్ మండల అధ్యక్షులు శంకర్, సామాజిక సేవకులు ఓం ప్రకాష్ సమాజం న్యూస్ జర్నలిస్ట్ విఠల్ గ్రామ పెద్దలు గ్రామస్తులు

# ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్యా లభిస్తుంది

## కూసుమంచి వాస్తవ

### ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య.

కుసుమంచి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు రాయల వీరస్వామి కూసుమంచి మండలంలో బడిబాట ముమ్మరంగా కొనసాగుతుంది. మంగళవారం కూసుమంచి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు రాయల వీరస్వామి నాయకన్ గూడెం, భగత్ వీడు తండా , రాజుపేట గ్రామాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదో తరగతి పూర్తయిన విద్యార్థులను కూసుమంచి ఉన్నత పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వం పాఠశాలల్లో అమలు చేసే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు ఎస్ డి



నూర్జహాన్, అనిత, అనురాధ ,సిఆర్పి వడ్లమూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



:పరుచూరి మురళి తల్లి మృతికి మంత్రి పొంగులేటి నివాళులు

ఖమ్మం : సీనియర్ కాంగ్రెస్ నాయకులు పరుచూరి మురళి తల్లి

## కూసుమంచి వాస్తవ

మృతి చెందడం పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి విచారం వ్యక్తం చేశారు. నగరంలోని బైపాస్ రోడ్డులో గల వారి నివాసంలో ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, రాష్ట్ర విద్యాసంక్షేమ, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు, కార్పొరేటర్ దొడ్డా నగేష్, మిక్కిలినేని నరేంద్ర, కొప్పెర ఉపేందర్, కొడాలి గోవిందరావు, బాణాల లక్ష్మణ్, బోడా శ్రావణ్, షేక్ ఇమామ్, ఉమ్మినేని కృష్ణ, కాంపాటి వెంకన్న తదితరులు ఉన్నారు

# కామ్రేడ్ నిర్మలక్కకు విప్లవ జోహార్లు




ఖమ్మం సదినం: ఈరోజు తెల్లవారుజామున సిపిఐ(ఎంఎల్) ప్రతిఘటనోద్యమ నాయకురాలు భారత విప్లవోద్యమ నిర్మాత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి గారి జీవిత సహచరి కామ్రేడ్ రాధక్క అలియాస్ నిర్మలక్కకు విప్లవ మరణించారు అక్కకు జోహార్లుగోదావరిలోయ ప్రతిఘటన పోరాటంలో అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి ఆదివాసీ, గిరిజనులకు భూమి పంపిణీ చేసి, పోడు భూములు కొట్టించి, ప్రజల్ని చైతన్యపరిచి అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు కామ్రేడ్ రాధక్క.సుదీర్ఘకాలం అజ్ఞాత జీవితం గడిపింది.జైలు నిర్బంధాలను ఎదుర్కొన్నది.ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా ప్రజా సమస్యల కోసం పోరాడింది,కామ్రేడ్ రాదక్క ఈరోజు ఉదయం మరణించింది. కామ్రేడ్ రాధక్కకు విప్లవ జోహార్లు అర్పిస్తూ. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతి సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కమిటీ తరుపున తెలియజేస్తున్నాము

# తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళన సభను జయప్రదం చేయండి



జూన్ 12న సాయంత్రం ఐదు గంటలకు రింగ్ రోడ్డు సెంటర్లో వైరా పట్నంలో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళన సభను నిర్వహిస్తున్నామని, దీనిలో ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఉద్యమకారుల నాయకుడు కే అర్జున్ రావు కోరారు. మంగళ వారం వైరా రిజర్వాయర్ స్విమర్స్ వద్ద కరపత్రాల ద్వారా ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కె అర్జున్ రావు మాట్లాడుతూ, 1969 నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి 369 మంది ఉద్యమకారులు ప్రాణాలు త్యాగం చేశారని మలిదశ ఉద్యమంలో 1200 మంది అమరులైనారని, పోరాడి సాధించుకున్న తెలంగాణను దోపిడీదారుల పరం చేశారని ఆయన విమర్శించారు. ఉద్యమకారులు అనేక కేసులలో ఇరికించబడే జైలు పాలైనారని, నిత్యం శ్రమిస్తూ రోడ్లమీదనే ఉన్నారని, చైనా లాంగ్ మార్చిన తలపించే విధంగా మిగిలిన మార్చిన నిర్వహించారని, సాధించుకున్న తెలంగాణలో ఉద్యమ ద్రోహులే కైవసం చేసుకుని లబ్ధి పొందినారని, నిజమైన ఉద్యమకారులకు న్యాయం జరగలేదని ఆయన ఆవేదన చెందారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని, ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు 250 గజాలు ఇవ్వాలని, అందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని ఉచిత బస్సు పాసులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ సాధన జరిగే 10 సంవత్సరాల కాలమైందనీ, దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వైరాలో సమ్మేళన సభను నిర్వహిస్తున్నామని ఉద్యమకారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పెద్దప్రోలు లక్ష్మయ్య మీరా, స్మైలీ తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 12 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మండలం అల్లాపూర్ గ్రామానికి చెందిన శరణప్ప కుమారుడు సుధాకర్ వివాహ వేడుకల్లో పాల్గొన్న నారాయణఖేడ్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వారు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఏక్ నాథ్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాములు, నాయకులు విట్టల్ రెడ్డి, సంగారెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

# 10 జీపీఏ సాధిస్తే ఇంటర్ లో ఫ్రీ అడ్మిషన్: సీఎం రేవంత్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 11 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్

10 జీపీఏ సాధిస్తే ఇంటర్ లో ఫ్రీ అడ్మిషన్: సీఎం రేవంత్

రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు త్వరలో విద్యా కమిషన్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. టెన్త్ లో సాధించిన విద్యార్థులకు ఇంటర్ కాలేజీల్లో ఫీజుల్లేకుండా అడ్మిషన్లు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. టెన్త్ టాపర్లకు పురస్కారాల అందజేత కార్యక్రమంలో మాట్లాడుతూ.. స్కూళ్లలో సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని అందుబాటులోకి తెస్తామని అన్నారు.

# నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన సదస్సు

కూసుమంచి వాస్తవ తెలంగాణ కూసుమంచి మండలంలోని



కూసుమంచి రైతు వేదికలో రైతులకు నకిలీ విత్తనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర మాట్లాడుతూ రైతులందరూ విత్తనాలను తప్పనిసరిగా లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద నుండి మాత్రమే తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా అనుమతి లేకుండా విత్తనాలను విక్రయిస్తున్నట్లయితే అటువంటి సమాచారాన్ని వెంటనే మండల వ్యవసాయ అధికారికి లేదా పోలీసు శాఖ వారికి తెలియజేయాలని సూచించారు. రైతులు విత్తనాలు కొన్న బిల్లును మరియు ఖాళీ ప్యాకెట్లను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని సూచించారు. అదేవిధంగా పత్తి గింజలు విత్తుకోవాలంటే తగిన వర్షపాతం అనగా 60 మిల్లీమీటర్ల వర్షపాతం వచ్చిన తర్వాత మాత్రమే పత్తి గింజలను విత్తుకోవాలని లేదంటే భూమిలోని వేడికి గింజలు సరిగా మొలకెత్తవని సూచించారు. అనంతరం వరి సాగులో మెళకువలు, ఎరువుల యజమాన్యం మొదలగు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం కూసుమంచి డివిజన్లో డిజిటల్ గ్రీన్ అనే ఎన్జీవో సంస్థ ద్వారా చేపట్టిన సాగుబాగు కార్యక్రమాన్ని గురించి తెలుసుకోవడానికి నాబార్డ్ తరపున పనిచేస్తున్న ఇన్స్పైర్ కంపెనీ నుండి వచ్చిన బిజేత్రి రాయ్, దేబెశ్ రాయ్ రైతులతో ముఖాముఖిలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి, ఏఈవోలు మరియు రైతులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలుపడం జరిగింది

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట కేంద్రంలోజూన్ 04న ఎలాంటి హడావుడి లేకుండా దేశంలో సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెల్లవడుతున్న సమయంలో, నీట్ పరీక్ష ఫలితాలు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్.టి.ఎ) ప్రకటించింది. ముందుగా జూన్ 14న అని ప్రకటించి ముందుగానే ఎలాంటి సమాచారం లేకుండా ఫలితాలు వెల్లడించడం పై దేశ వ్యాప్తంగా అనేక ఫిర్యాదులు వస్తున్నాయి.ప్రధానంగా ఎన్.టి.ఎ ను తీసుకుని వచ్చిన నుండి దాని పారదర్శకత పై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.గత పరీక్షలలో ఎన్.టి.ఎ.చేసిన ఘోర తప్పిదాలను, అవకతవకలు మళ్ళీ పునారవృతం అవుతున్నాయి.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ ఎంబిబిఎస్-బిడిఎస్ గ్రాడ్యుయేట్ స్థాయి ప్రవేశ పరీక్షలో మొత్తం మార్కులు 720. ప్రతి సరైన సమాధానానికి 4 మార్కులు ఇవ్వబడతాయి, అయితే ప్రతి తప్పు సమాధానానికి మొత్తం నుండి 1 మార్కు తీసివేయబడుతుంది, అయితే సమాధానం లేని ప్రశ్నలు గుర్తించబడవు. అలాంటప్పుడు, 719 మరియు 718 వంటి మార్కులు పొందడం గణితశాస్త్రంలో సాధ్యం కాదు. కానీ అలాంటి సందర్భాలు ఈ ఫలితాల్లో కనిపించాయి. ఈ ఏడాది ఫలితాలు గ్రేస్ మార్కింగ్ కోసం అని %చీూా% క్యాజువల్‌గా ఒక ప్రకటనలో తెలిపింది. కానీ ఈ ఏడాది పరీక్షకు ముందు %చీూా% ప్రచురించిన మార్గదర్శకాలలో ఎక్కడా ఈ గ్రేస్ మార్కింగ్ పథకం గురించి ప్రస్తావించలేదు.అంతేకాకుండా, ఒకే సెంటర్ నుండి వరుసగా రోల్ నంబర్లు ఉన్న విద్యార్థులు ఒకే మార్కులను పొందారని ఫిర్యాదులు ఉన్నాయి, యాదృచ్ఛికంగా 720 కి 720 వచ్చాయి. అంటే ఈ ఫలితాలును బట్టి అభ్యర్థులు ఇక నుండి ర్యాంకులు వచ్చిన ఆయా




ప్రైవేట్ కాలేజీలలో అడ్మిషన్ తీసుకోవలసి వస్తుంది, ఇది సిలబస్‌లో గణనీయమైన తగ్గింపు వంటి %చీూా% విధానాల కారణంగా. మోదీ ప్రభుత్వ హయాంలో ఎన్ఎంసీ, ఎన్‌టీఏ సంయుక్తంగా వైద్య విద్యను ప్రైవేటీకరించిన తీరు దేశ భవిష్యత్తుకు ప్రమాదకరం. వైద్య రంగంలో రాష్ట్ర ఆధారిత ఉమ్మడి ప్రవేశ పరీక్ష విధానాన్ని మార్చడం వల్ల అంతులేని అవినీతి జరిగిందన్న వాదన ఇప్పుడు నీట్-యూజీకి సంబంధించి కూడా ముందుకు వస్తోంది.ఈ ఘటనపై తక్షణమే పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా డిమాండ్ చేస్తోంది. %చీూా%ని రద్దు చేయాలని మరియు ఇప్పటి వరకు దాని స్కామ్‌లన్నింటినీ విచారించాలని మేము డిమాండ్ చేస్తున్నాము. %చీూా% ద్వారా విద్య కేంద్రీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని %ూఖీ×% దేశవ్యాప్తంగా విద్యార్థి సమాజానికి పిలుపునిస్తుంది. సమగ్రమైన విచారణ జరిపించి ,రీ - ఎగ్జామ్ నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. నీట్ అవకతవకలు పై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తున్నట్లు తెలిపారు

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రజనీకాంత్ విజయ్ రజినీకాంత్ కార్తీక్ వికాస్ సాయి కృష్ణ రఘువరన్ తదితరులు పాల్గొన్నారు

# సదాశివపేట జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా .సదాశివపేట మండలం కారు రెండు లారీలు ఢీకొని ఇద్దరు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది ఆదివారం యు టర్న్ చేసే క్రమంలో ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నాయి ఈ ప్రమాదంలో కారులోని ప్రయాణిస్తున్న ఒకరు లారీలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరికొందరికి గాయాలయ్యాయి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు అనంతరం సహాయక చర్యలు రేపటిని పోలీసులు హాస్పిటల్ కి తరలించారు మృతులు ఎప్పటి వరకు అనేది తెలియాల్సి ఉంది ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి వివరాలు చేయాల్సి ఉంది

# సదాశివపేటలో జీనియస్ స్కూల్ ప్రారంభోత్సవం విద్యలో అగ్రగామిగా సదాశివపేట కావాలి మున్సిపల్ చైర్మన్ అపర్ణ పాటిల్

సదాశివపేట వస్తావ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట




పట్టణంలో. మానవ జీవనానికి విద్య ఎంత అవసర మో సభ్య సమాజంలో సంస్కర వంతులను కూడా అంతే బాధ్యతతో తయారు



చదివించడం మంచి నిర్ణయం అన్నారు జీనియస్ పాఠశాలలో అత్యంత అనుభవైన క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయులచే బోధించడం ద్వారా మంచిర్యాంక్ సాధించే అవకాశం ఉందని తెలిపారు ప్రభుత్వం తరపున తమ తరపున ఎలాంటి సహాయ సహకారాలు కావాల్సిన




చేయాలని సదాశివపేట మున్సిపల్ చైర్మన్ అపర్ణ పాటిల్ అన్నారు ఆదివారం జీనియస్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాల ప్రారంభోత్సవం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో కార్పొరేటర్ విద్యను అందించుటకు ముందుకు వచ్చిన జీనియస్ పాఠశాల యజమానుం అభినందించారు గ్రామ ప్రాంతాలలో విద్యార్థులకు ఐఐటి జెనిట్ ఫౌండేషన్ కోర్సు అందిస్తామని పేర్కొన్నారు జిల్లాలలో జీనియస్ పాఠశాల నుంచి మంచిర్యాంక్ సాధించి పట్టణం కు మంచి పేరు తేవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్. బిజెపి నాయకులు రాజేశ్వరరావు దేశ్ పాండే కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి రాజ్ కౌన్సిలర్ వొదెల మాణిక్ రావ్ పాఠశాల యజమాన్యం పోల.శ్రీనివాస్ పోల. వెంకటేష్ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి పట్టణంలో భారీ వర్షం రోడ్లన్నీ జలమయం



సంగారెడ్డి జిల్లా వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా పట్టణంలో సోమవారం భారీ వర్షం కురిసినది రెండు గంటలకు పైగా వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పోతిరెడ్డిపల్లి చివరస్త వరకు రోడ్డుపై వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు రోడ్లపై వర్షపు నిలిచిపోవడంతో మున్సిపల్ సిబ్బంది సహాయక చర్యలను చేపట్టారు. వర్షపు నీరు నిలవకుండా వర్షాలకు పడే ముందు మున్సిపల్ సిబ్బంది నాళాలను పరీక్ష చేసుకోవాలని ప్రజలు తెలిపారు. సోమవారం వర్షం పడడంతో ఓల్డ్ బస్టాండ్ అంగడి బజార్లో నీరు నిలిచిపోవడంతో కూరగాయల మార్కెట్ అంతా నీటిలో మునిగి పోయినది. మున్సిపల్ సిబ్బంది కూరగాయల మార్కెట్ను మంచిగా చేయాలని కోరారు.

# సంగారెడ్డి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన.

సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : నీటి పరీక్ష అవకతకథాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ నీటి పరీక్షలను రద్దుచేసి మళ్ళీ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో నాయకులు రజినీకాంత్ విజయ్ కార్తీక్ వికాస్ సాయి కృష్ణ రఘువరన్ పాల్గొన్నారు.



# కేంద్ర మంత్రులకు శుభాకాంక్షలు గోదావరి అంజిరెడ్డి





పటాన్ చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: రాష్ట్ర బిజెపి కార్యాలయంలో సోమవారం కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ప్రస్తుత అధ్యక్షులు కిషన్ రెడ్డి ని మరియు మాజీ అధ్యక్షులు సంజయ్ ని మర్యాదపూర్వకంగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి వారిని కలిసి కేంద్ర మంత్రివర్గంలో స్థానం పొందినందుకు వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేసిన గోదావరి అంజిరెడ్డి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమందర్ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి జై శ్రీ మరియు దేశ పాండే తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేట మండల విద్యాధికారి ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాల పంపిణీ





సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని ఉన్నత పాఠశాలలకు 10/06/2024 నాడు మండల విద్యాధికారి ఆధ్వర్యంలో పాఠ్యపుస్తపు కాల పంపిణీ కార్యక్రమం జరిగింది 11నాడు మండలంలో ఉన్నటువంటి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఉంటుందిపాఠశాల ప్రారంభమయ్యే రోజు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు కచ్చితంగా అందజేయాలని మండల విద్యాధికారి శంకర్ తెలిపారుదాదాపు అన్ని పాఠశాలలకు 90% పాఠ్య పుస్తకాలు సరఫరా చేయడం జరిగిందిప్రతి విద్యార్థి కచ్చితంగా పాఠ్యపుస్తకాలు అందజేసే బాధ్యత ఆ పాఠశాల హెడ్మాస్టర్ తీసుకోవాలని తెలియజేయడం జరిగింది

# విశ్రాంతి లేకుండా నిరంతరంగా బాల కార్మికులను బడిలో చేర్పించాలి ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఈరోజు విశ్రాంత మండల విద్యాధికారి దండు అంజయ్య మర్యాదపూర్వకంగా హైదరాబాద్ లొని ఎమ్మెల్యే క్వార్టర్లు పేదల గురువు అంజయ్యబాల కార్మికుల విజయగాథల పుస్తకాన్నిసంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారికి అందించారు. ఈ నెల 15న తన పదవి విరమణ సమావేశానికి హాజరుకావాలని కోరారు. పదవికి మాత్రమే విశ్రాంతి ఉందని, నిరంతరంగా విశ్రాంతి లేకుండా బాల కార్మికులను బడిలో చేర్పించడానికి కృషి చేయాలని పేద విద్యార్థులకు సహాయం చేయాలని అంజయ్యను చింతా ప్రభాకర్ కోరారు. 2016 నుండి సదాశివపేట మండలంలో ఉత్తమ బోధనకు బాల కార్మికులు బడిలో చేర్పించుటకు అందులో పేద బాలికలను కస్తూరిబా బాలిక పాఠశాలలో చేర్పించినందుకు డి. అంజయ్యను చింతా ప్రభాకర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ



పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తూన్నా స్కూల్స్, కాలేజీలపై చర్యలు తీసుకోవాలి.






**జిల్లా డిఈఓ కీ వినతి పత్రం అందించినా ఎన్ఎస్ యుఐ, యూత్ కాంగ్రెస్ నేతలు.**

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ..ఉప్పల్, ఇసిఐయల్ ,మేడ్చల్ జిల్లా ప్రాంతం లో అనేక ప్రైవేట్ పాఠశాల, కాలేజ్ లలో అధిక ఫీజు వసూలు చేస్తూ సామాన్య జనాలనూ దోపిడి చేస్తున్నారు. విచ్చలవిడిగా అనుమతి లేని కాలేజీలు, స్కూల్స్ పుట్టాగొడుగుల్లా పుట్టుక వస్తున్నాయి. వీటి పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి అని మేడ్చల్ జిల్లా డిఈఓ కీ ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటెసీ లింగస్వామి, ఉప్పల్ అసెంబ్లీ ఎన్ఎస్ యుఐ ప్రెసిడెంట్ కిషోర్ బండిరాల , రాజేష్ కుమార్,సాయి, ఈశ్వర్, పాల్గొనడం జరిగింది.

# కార్యకర్తల కుటుంబాలను కలిసిన నీలం మధు





పటాన్ చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ఆదివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన బాలు గారి శ్రీనివాస్ కూతురు అనారోగ్యంతో మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న నీలం మధు వారి కుటుంబాన్ని స్వయంగా పరామర్శించారు. యువసేన సభ్యులు నారబోయిన నర్సింగరావు గత కొన్ని రోజుల క్రితం ద్విచక్ర వాహనం పై నుండి పడి గాయపడగా పరామర్శించారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028